క్లుప్తంగా

ఆలయంలో ప్రత్యేక పూజలు



అమ్మవారి కుంకుమార్చనలో భక్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ అర్చకులు తెలిపారు. ఆదివారం మండలంలోని చిట్కుల్ శివారులో మంజీరా తీరాన వెలసిన చాముండేశ్వరి అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అనంతరం భక్తులు అమ్మవారికి ప్రదక్షిణలు చేసి, ఒడిబియ్యంతో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అర్చకులు తీర్థ, ప్రసాదాలు వితరణ చేశారు.

తునికి నల్లపోచమ్మ ఆలయంలో..

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్లపోచమ్మదేవి ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం దేవాదయశాఖ ఇన్‌స్పెక్టర్, ఆలయ ఇన్‌చార్జి ఈఓ రంగారావు, జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శివప్ప, రాజేశ్ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకొని కుంకుమార్చన చేయించారు. బోనాలు తీసి ఒడిబియ్యం పోసి, మొక్కులు తీర్చుకున్నారు. దీంతోపాటు పలువురు భక్తులు తలనీలాలు సమర్పించి, వాహనాలకు పూజలు చేయించారు. కార్యక్రమంలో అర్చకులు శివప్ప, రాజేశ్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



మహేశ్‌కుమార్‌గౌడ్‌తో కాంగ్రెస్ నాయకులు

రామాయంపేట(మెదక్): పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఆదివారం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రామచందర్ గౌడ్, చిన్నశంకరంపేట మాజీ ఎంపీపీ పందరి గౌడ్ సన్మానించారు. ఈ మేరకు ఆయన నివాసంలో కలిసిన తాము పార్టీ పరిస్థితిపై చర్చించినట్లు తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిని కలిసిన వారిలో పార్టీ గీతా సెల్ ప్రతినిధులతో పాటు జిల్లాకు చెందిన పార్టీ నాయకులు ఉన్నారు.

మెదక్‌జోన్: నూతనంగా ఎన్నికైన పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌ను మెదక్ కాంగ్రెస్ సీనియర్ నేత మ్యాడం బాలకృష్ణ ఆదివారం హైదరాబాద్‌లో కలిసి సన్మానించారు.

మనోహరాబాద్(తూప్రాన్): నూతనంగా తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన మహేశ్ కుమార్‌గౌడ్‌ను కాంగ్రెస్ మండల నాయకులు ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. వీరిలో పెంటాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణాగౌడ్ , సత్యనారాయణగౌడ్‌లున్నారు.

ఉపాధ్యాయుడికి నంది అవార్డు



అవార్డును అందుకుంటున్న మల్లికార్జునగౌడ్

టేక్మాల్(మెదక్): వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో గురుబ్రహ్మ బంగారు నంది అవార్డును మండల కుసంగి గ్రామ ఉపాధ్యాయుడు మల్లికార్జునగౌడ్ అందుకున్నారు. నిరుపేద విద్యార్థులకు పలు రకాల సేవలు చేసినందుకు రవీంద్రభారతిలో నిర్వహించిన టీచర్స్ డే ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా బంగారు నంది అవార్డు – 2024ను అందుకున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

శివ్వంపేట(నర్సాపూర్): రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని గంగాయిపల్లి గ్రామానికి చెందిన ఒగ్గు శ్రీనివాస్ గ్రామం నుంచి తూప్రాన్‌కు బైక్‌పై వెళ్తుండగా తూప్రాన్ – నర్సాపూర్ హైవే శభాష్‌పల్లి గ్రామ శివారులో వెనకాల నుంచి లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీనివాస్ రెండు కాళ్లు విరగడంతో పాటు తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.



నర్సాపూర్‌లో మట్టి గణపతికి పూజలు చేస్తున్న యువకులు



శివ్వంపేట(నర్సాపూర్): గోమారంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి



నిజాంపేటలో కొలువు దీరిన భారీ గణనాథుడు

మహా గణపతిం.. మనసా స్మరామి..



చిన్నశంకరంపేట(మెదక్): చెన్నాయిపల్లిలో..



కాడిపల్లిలో..

వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వాడవాడలా గణనాథులను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



చేగుంట సీతారామ కాలనీలో ..



టేక్మాల్‌లో మట్టి గణపతులతో మహిళలు



చిలప్‌చెడ్(నర్సాపూర్): ఫైజాబాద్‌లో ..



శివ్వంపేట(నర్సాపూర్): పిల్లుట్లలో..



పెద్దశంకరంపేటలో వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు



కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో..



తూప్రాన్‌లో ..



వెల్దుర్తిలో ..

సెల్ఫీ విత్ గణపతి



రెడ్యానాయక్, 4వ వార్డు, నర్సాపూర్, మెదక్ జిల్లా



ఎస్.కళాహరస్థిత, గోకుల్‌నగర్, నర్సాపూర్, మెదక్ జిల్లా



బి.నిర్విఘ్న

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని దొంతి గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ దాతృత్వంతో 30 మంది యువ క్రీడాకారులకు నవీన్‌గుప్తా దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు మురళీకృష్ణ, జగని, వేణు, జావేద్, రాజు, శ్యామ్, వేణు కుమార్, జీవన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఈ బియ్యం మాకొద్దు

రేషన్ షాపు ఎదుట వినియోగదారుల నిరసన

అల్లాదుర్గం(మెదక్): మండలంలోని రాంపూర్ గ్రామంలో ఆదివారం నాసిరకం బియ్యం మాకొదంటూ వినియోగదారులు రేషన్ షాపు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ నెల రేషన్ షాపులకు నాణ్యతలేని ముక్కిన, నూకలున్న బియ్యం సరఫరా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని నెలలుగా రేషన్ షాపులకు డీలర్లు నూకలున్న అధ్వానమైన బియ్యం సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. గోదాంలోని అధికారులు పలు అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ముక్కిన బియ్యం ఎలా తినాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ నెల ఇలాంటి బియ్యం వస్తున్నా.. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. కలెక్టర్ స్పందించి పేదలకు నాణ్యమైన బియ్యం పంపిణీ చేయాలని కోరారు.



రాంపూర్ రేషన్‌షాపు ఎదుట నిరసన తెలుపుతున్న వినియోగదారులు

కాలనీ పేరు మార్పు చేస్తూ తీర్మానం

నర్సాపూర్: మున్సిపాలిటీలోని ఓ కాలనీవాసులు తమ కాలనీ పేరు మారుస్తూ తీర్మానం చేయడంతో పాటు కొత్త కమిటీని ఎన్నుకున్నారు. పట్టణంలో ఇప్పటి వరకు న్యూ శ్రీరాంనగర్ కాలనీగా ఉన్న కాలనీ పేరును ఆదివారం కాలనీవాసులు సమావేశమై బృందావన్ కాలనీగా మారుస్తూ తీర్మానించినట్లు నూతన అధ్యక్షుడు విజయభాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీ పేరు మార్చడంతో పాటు కాలనీ కమిటీని సైతం ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. బృందావన్ కాలనీ అధ్యక్షుడిగా తాను ఉపాధ్యక్షుడిగా సురేష్‌నాయక్, కోశాధికారిగా షేక్ అల్లా బక్షు, సలహాదారుడిగా నరేందర్, కార్యవర్గ సభ్యులుగా రాజ్‌కుమార్, జాషువా, నజీరుద్దీన్, నాగయ్య, పెద్దసాయిలు, భరత్‌నాయక్, భాస్కర్‌గౌడ్‌లను ఎన్నుకున్నారని విజయభాస్కర్ వివరించారు. అనంతరం పదవ వార్డు కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్‌లను కలిసి కాలనీ పేరు మార్చిన విషయాన్ని వివరించినట్లు తెలిపారు.



మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్‌కు వివరిస్తున్న బృందావన్ కాలనీ కమిటీ అధ్యక్షుడు విజయభాస్కర్

తపస్ మండలాధ్యక్షుడిగా నరేందర్

హవేళిఘణాపూర్(మెదక్): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ మండల అధ్యక్షుడిగా నరేందర్, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ ఎన్నికయ్యారు. తపస్ జిల్లా అధ్యక్షులు ఎల్లం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఆయన తెలిపారు. నూతనంగా ఎన్నికైన నరేందర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొన్నారు.

కూలిన ఇళ్ల పరిశీలన

పెద్దశంకరంపేట(మెదక్): ఇటీవల మండలంలో కురిసిన భారీ వర్షాలకు కూలిన ఇళ్లను తహసీల్దార్ గ్రేస్‌బాయి పరిశీలించారు. మండల కేంద్రంలో 14 ఇళ్లు కూలిపోయాయని, వీటికి ఆర్థికసాయం అందించేందుకు ప్రభుత్వానికి నివేదించమని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటరాములు, జూనియర్ అసిస్టెంట్ నిర్మల, సిబ్బంది ఆనంద్, బాగయ్య తదితరులు ఉన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో వర్షాలకు ధ్వంసమైన ఇళ్లను పరిశీలించినట్లు తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. పాక్షికంగా కూలినందున ఒక్కొక్క నివాస గృహానికి ప్రభుత్వం నుంచి రూ. 6500 చొప్పున వచ్చేలా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపామన్నారు.



వర్షాలకు కూలిన ఇళ్లను పరిశీలిస్తున్న తహసీల్దార్

సంక్షిప్త వార్తలు

◆ **నల్లా నీళ్లలో చేప**

నర్సాపూర్: నల్లా నీళ్లలో చేప పిల్ల వచ్చింది. మున్సిపాలిటీలో నల్లాల ద్వారా నీళ్లతో పాటు చేప పిల్లలు పంపిణీ చేస్తున్నారా అనే అనుమానాలు కల్గుతున్నాయి. ఆదివారం అదే కాలనీకి చెందిన సందీప్ ఇంటికి చెందిన నల్లా ద్వారా నీళ్లు పట్టుకుంటుండగా.. చేప పిల్ల వచ్చిందని ఆయన చెప్పారు.

◆ **వృద్ధులకు అన్నదానం**



వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని మానెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి తన స్వగ్రామంలో దీనస్థితిలో ఉన్న వృద్ధులకు రెండు పూటలా భోజనం అందించడానికి ముందుకొచ్చారు. ఉదయం, రాత్రి సమయాల్లో తన ఇంటి వద్దే భోజనం వండించి, టిఫిన్ బాక్సుల్లో వాలంటీర్ల ద్వారా నిరుపేదల ఇళ్లకు చేర్చడానికి నిత్యాన్నదానం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు పోతిరెడ్డి, శ్రీనివాస్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

◆ **వాటర్ ప్లాంట్ ప్రారంభం**



రామాయంపేట(మెదక్): పట్టణానికి చెందిన పుట్టి సందీప్ తన తల్లి జ్ఞాపకార్థం ఆరో వార్డులో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి విజయకుమార్ వేర్వేరుగా ప్రారంభించారు. అనంతరం ప్లాంట్ వినియోగానికి సంబంధించి కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాదగిరి, బీజేపీ పట్టణాధ్యక్షుడు భానుచందర్, మండలాధ్యక్షుడు దయానందరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నాగరాజు, బీజేపీ నాయకులు రాజేంద్రప్రసాద్, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

◆ **శివ్వంపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా రవి**

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా మూడోసారి బొడ్డు రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం చండిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ప్రెస్‌క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులందరూ ఏకగ్రీవంగా రవిని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా అబ్దుల్ అజీజ్, ఇసుగారి మల్లేశ్, ప్రధాన కార్యదర్శిగా బాసంపల్లి పోచగౌడ్, ఉపాధ్యక్షులుగా పెద్దగాని నట్‌రాజ్‌గౌడ్, వజ్జె రాజు తదితరులను ఎన్నుకున్నారు.

◆ **పీఆర్టీయూ టీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక**

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండల పీఆర్టీయూ టీఎస్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నవీన్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షుడిగా శ్రీశైలం, మహిళా ఉపాధ్యక్షురాలిగా బాలమణి, మండల కార్యదర్శిగా వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు మద్దతు తెలిపిన ఉపాధ్యాయులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో విద్యారంగ సమస్యలతో పాటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, కృష్ణ, మండల మాజీ అధ్యక్షుడు హరిరంజన్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.